ఆ సందడి చూస్తుంటేనే ఆ ఇంట్లో ఏదో విశేషం ఉన్నట్లు తెలుస్తోంది. నేను వెళ్ళవలసింది ఆ ఇంటికే. అక్కడ నెకెట్లా ఆహ్వానం పలుకుతారో ఊహించుకుంటూ లోపలికి అడుగుపెట్టాను. అసలు నేనెవరో ఈ హడావుడి ఏమిటో మీకు తెలియదు కదూ ! నా క్లోజ్ ఫ్రెండు సుజాత హడావుడి అది. నేను ఇటు పెళ్ళికూతురుకు, అటు పెళ్ళికొడుకుకు సంబంధించినదాన్ని. పెళ్ళికొడుకు మా పెదనాన్నగారి అబ్బాయి. అసలు ఈ సంబంధం కుదరడానికి మూలకారకురాల్ని నేనే ! పెళ్ళి కుమారుడి తరపున రావచ్చుగాని, సుజాత బలవంతంమీద పెళ్ళిరోజు మాత్రం పెళ్ళికూతురుతోనే ఉండవలసివచ్చింది. అందుకే హడావిడిగా ఇంట్లోకి వెళ్ళాను. ఇంటిముందు చిన్నా, పెద్దా ఎవరూ కనిపించలేదు. ఆశ్చర్యంగా హాల్లోకి వెళ్ళాను. సినిమా నడుస్తుంటే థియేటర్‌లో జనం వున్నట్లు అందరూ అక్కడే కూర్చుని వున్నారు. వాళ్ళ ఎదురుగా అద్దాలు వున్నాయి. నేనేదైనా బ్యూటీపార్లర్‌కు వచ్చానా అనిపించింది. అసలు అక్కడ ఏం జరుగుతుంది ? నన్నెవరైనా చూశారు ? అని గుమ్మంలో నిల్చొని చూస్తుండగా సుజాత అక్క కనిపించింది. అసలు ఆమె పెళ్ళికూతురన్నట్లుగా అలంకరించుకొని వుంది. నన్ను చూడగానే ఒక చిరునవ్వు నా మొహాన పడేసి తుది మెరుగులు దిద్దుకోవడంలో మునిగిపోయింది. నాకు భలే ఆశ్చర్యంవేసింది. మామూలుగా నన్ను చూడగానే ఒక గంటసేపైనా వదలకుండా మాట్లాడేది ఇదేమిటి ? ఇలా మారింది ? అనుకుంటా ఉండగానే సుజాత అమ్మగారు దగ్గరకు వచ్చి "అమ్మాయ్ వచ్చావా ? నీకోసమే చూస్తున్నాం. సుజాత లోపల వుంది. దాన్ని అలంకరించే బాధ్యత నీదే. లోపలికి వెళ్ళు, ఆ బ్యాగ్ ఇలా ఇయ్యి లోపల దాస్తాను"


అంటూ తన పలకరింపు పూర్తయ్యిందన్నట్లు బ్యాగ్ తీసుకొని లోపలికి వెళ్ళింది. ఇక్కడ వీళ్ళెలాగూ టిఫిన్ పెడతారని ఏమీ తినకుండా వచ్చిన నాకు ఆకలే మిగిలింది. సుజాతను తయారుచేసే బాధ్యత నా మీదే పెట్టింది. కాబట్టి లోపలికెళ్ళాను. అక్కడ సుజాత మరికొంతమంది ఫ్రెండ్స్ కూర్చుని



వున్నారు. నన్ను చూడగానే సుజాత ముఖం సంతోషంతో వెలిగిపోయింది. అది చూసిన నాకు హమ్మయ్య ! కనీసం ఇదైనా నేనూహించిన విధంగా వుందనిపించింది. దాని అలంకరణ ఇలా మొదలుపెట్టానో లేదో హఠాత్తుగా హడావుడి మొదలయ్యింది. మగపెళ్ళివారు వచ్చారేమో అనుకుంటూ బయటికి వచ్చాను. సుజాత అక్కనడిగితే 'వీడియోవారు వచ్చారు. వారికి టీ, టిఫెన్ ఏర్పాట్లు చూడాలంటూ' లోపలికి వెళ్ళింది.

ఇది వీడియో మహత్యమా ! అనుకుంటూ సుజాత దగ్గరికెళ్ళి విషయం చెప్పాను.

ఇక్కడ ఒక ముఖ్య విషయం మీకు చెప్పాలండి. ఆడపెళ్ళివారు, మగపెళ్ళివారు ఇటు పల్లెటూరితనానికి అటు పట్నవాసానికి మధ్యస్థంగా ఉంటారని చెప్పవచ్చు. వీరికి నాగరికంగా వుండాలని సరదా ! కానీ ఎలా వుండాలన్నది మాత్రం తెలియదు.




రాజా నిన్ను ప్రేమించాను నన్ను మోసం చేయవుకదా?
నిన్నెందుకు మోసం చేస్తాను?
మా ఆవిడమీద ఒట్టు

భాస్కర్ భరద్వాజ్, కొమరిపాలెం

మా నాన్న జీవితంలో వాహనయోగం కలుగుతుందంటే ఏదో అనుకున్నా అంటూ వాపోయాడు విశ్వం.
ఏమైందిరా? అడిగాడు వాసు
రెండుకాళ్లు విరిగి చక్రాల కుర్చీ వచ్చిందిరా?
వాసు: ఆ...!!!

భరద్వాజ్

# వీడియో పెళ్ళి

## యం. ఆర్. దేవి


ఇంతలో మగపెళ్ళివారు వచ్చారని తెలిసింది. ఆడపెళ్ళివారు వారిని ఆహ్వానించడానికి సిద్ధమయ్యారు కాని ఎంతకూ వెళ్ళరు. ఇంకా ఆలస్యం దేనికని అడిగితే "వీడియో తీసేవాళ్ళు టిఫెన్ తింటున్నారు. వాళ్ళు రాకుండా ఎలా ?" అంటూ అలాగే నిలబడ్డారు.

ఒక పావుగంటకి వీడియోగ్రాఫర్లు వచ్చారు. మగపెళ్ళివారిని ఆహ్వానించడానికి పెద్దగుంపు తయారయ్యారు. అందులో ఒకరిని ఒకరు తీసుకుంటూ వీడియో ముందుకు వెళ్ళడం మొదలుపెట్టారు. సుజాత, అక్క, తల్లి ఎలాగూ ముందుండాలి కాబట్టి వాళ్ళను మాత్రం ఎవరూ నెట్టేయడం లేదు. సుజాత తల్లి మాటిమాటికి తన నగలు, చీర వీడియోలో సరిగా పడేట్లు చూసుకుంటూ నడుస్తుంది. ఇక అక్క సరేసరి. ఎక్కడలేని వయ్యారం తన నడకలో చూపిస్తూ పరిసరాలనే మరచిపోయి నడుస్తుంది. పావుగంటలో చేరేదూరాన్ని అరగంటలో చేరారు. అయినా వాళ్ళకు తృప్తికాలేదు. చాలా తొందరగా వచ్చేసినట్లనిపించింది. మగపెళ్ళివారికి ఆలస్యం అయినందుకు కోపం వచ్చిందని, వాళ్ల మొహాలను చూడగానే అర్థమయ్యింది. ఎంతగా కోపాలు వచ్చాయో అనుకుంటూ హడలిపోతున్న సుజాత తండ్రికి బ్రహ్మాండమయిన ఐడియా వచ్చింది. అతను వెంటనే వెళ్ళి వీడియో తీసేవాడి చెవిలో ఏదో ఊది రావడం, వాళ్ళు వీడియో కెమెరా మగపెళ్ళివారిపైకి తిప్పడం, అది గమనించిన మగపెళ్ళివారిలో సంచలనం కలిగి, తమ కోపాన్ని మరచిపోయి, వీడియోలో మంచిగా పడటం కోసం రకరకాల ఫోజుల్లో నిలబడటం, అన్ని నిమిషాల మీద జరిగిపోయాయి.

పెళ్ళికొడుకు తండ్రి తన కోపాన్ని దిగమింగుకొని, చిరునవ్వు చిందిస్తూ వీడియో కెమెరాకు దగ్గరగా వచ్చి, అందులో తాను పడుతున్నానని నిర్ణయించుకొన్నాక, వియ్యంకుడిని చూస్తూ "ఎందుకింత ఆలస్యం అయ్యింది ? అంతా కులాసాయేనా ? ఇక్కడ ఎండలు బాగా వున్నట్లున్నాయి ?" అంటూ అర్థం లేకుండా, ఒకదానికొకటి సంబంధం లేకుండా మాట్లాడుతూనే ఉన్నాడు.

ఆడపెళ్ళివారు దానికనుగుణంగా ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ మధ్య మధ్య వీడియో కెమెరా వైపు దొంగచూపులు చూడసాగారు. 'ఎదుర్కోళ్ళ'లో ఆనవాయితీగా జరగవలసిన తతంగం అంతా జరిగాక వారికి విడిదిని చూపెంచడం, అక్కడవారికి జరగాల్సిన మర్యాదలు వీడియో కెమెరా సమక్షంలో జరిగిపోయాయి.

చివరకు ముహూర్తం దగ్గర పడింది. పనిలేకపోయినా వీడియో కెమెరా ముందు అటూ




రామనాథం: సినిమాకు టైం అవుతుంది ఇంకా మీ అమ్మ అక్కడేం చేస్తుందిరా అని అడిగాడు ట్యూషన్‌కు వెళ్ళుతున్న సూర్యాన్ని.
సూర్యం: సినిమాకు చాలా 'సింపుల్‌గా' తయారవ్వాలని రెండుగంటల నుంచి మేకప్ చేసుకుంటుంది నాన్నగారు.

వి. సుధ

కస్టమర్: నా ఫోటో తీసివ్వమంటే ఎక్కడిదో చింపాజీ ఫోటో వేశావేమిటి?
ఫోటోగ్రాఫర్: అద్దంలో మీ ముఖం చూసుకొని ఆ తర్వాత నాతో మాట్లాడండి సార్ అంటూ దురుసుగా సమాధానం ఇచ్చాడు ఫోటోగ్రాఫర్.

ఇటీ తిరిగేవారి సంఖ్య పెరుగుతోంది. విడియోవాళ్ళను పట్టించుకున్నంతగా, పెళ్ళికొడుకును కూడా పట్టించుకోవడంలేదు. ఇది కనిపెట్టి వీడియోవాళ్ళు తమకు కావలసిన సేవలను చేయించుకుంటున్నారు. వాళ్ళు మంచినీళ్ళు అడిగిన మరుక్షణం ఒక డజన్ గ్లాసులు వాళ్ళముందుంటున్నాయి. ముహూర్తం దగ్గరపడుతున్నకొద్దీ సుజాతకు భయం, సంతోషం కలుగుతున్నాయి. "పెళ్ళి జరిగేంతవరకూ నువ్వు నా పక్కనే వుండవే" అంది నా వైపు తిరిగి, ఇప్పటికి ఇది ఎన్నోసారో అది చెప్పడం, దాని భయం దానిది. "నేను నీ దగ్గరే వుంటాను సరేనా !" అంటూ భరోసా ఇచ్చాను.

పెళ్ళి తంతు ప్రారంభమయ్యింది. "పెళ్ళికూతుర్ని తీసుకురండి" అన్నారు. నేను, సుజాత అక్క చెరొకవైపు వుండి తీసుకెడుతున్నాం పెళ్ళికూతుర్ని.

పెళ్ళికూతుర్ని తీసుకువచ్చేటప్పుడు వీడియో తీయడం మామూలే కదా! సరిగ్గా వీడియో కెమెరా ముందుకొచ్చేసరికి అంతవరకూ వెనకగా వస్తున్న పిన్నిగారికి సుజాతపై ఒక రకమైన ప్రేమ పుట్టుకొచ్చింది. అందరిని నెట్టుకుంటూ ముందుకు వచ్చి నన్ను ఒక్క తోపు వెనక్కి తోసింది. నా అదృష్టం బాగుందేమో కింద మాత్రం పడలేదు. తలవంచుకుని నడుస్తున్న సుజాతకు ఈ విషయం తెలీదు. పిన్నిగారిది భారీకాయం కావడం చేత వీడియోగ్రాఫర్‌కు పెళ్ళికూతురుకు అడ్డంగా పిన్నిగారే కనిపించసాగారు. దీనితో దూరంగా నిలబడి తీద్దామనుకొని వీడియో కెమెరాను ఆఫ్‌చేసి తగిన స్థలం చూసుకోసాగాడు. ఎప్పుడైతే వీడియో తీయడం ఆగిపోయిందో, పిన్నిగారి నడక ఆగిపోయింది. సుజాతను గట్టిగా పట్టి ఆపింది. అప్పటికి వీడియో అతను తగిన స్థలం చూసుకొన్నాడు.


పిన్నిగారు అతడి వైపు కోపంగా చూస్తూ 'నువ్వు వీడియో తీస్తున్నావనుకొని ఇంత దూరం నడిచాం. మళ్ళీ మొదటి నుంచి తియ్యి' అని సుజాతను తీసుకొని వెనక్కి వెళ్ళింది. మళ్ళీ పెళ్ళి నడక మొదలయ్యింది. చివరకు పందిట్లోకి తీసుకొచ్చి కూర్చోబెట్టారు. ఇక పందిట్లో పురోహితుడు మంత్రాలు చదువుతున్నా, అతని మనసు మాత్రం తాను వీడియోలో ఎలా పడుతున్నానో అని ఆలోచిస్తోంది. ఈ ఆలోచనల్లో పడి జీలకర్ర— బెల్లం పెట్టించడం మరచిపోయాడు. 'మాంగల్యం తంతునానేనా, మమ జీవన హేతునా' అంటూ మంగళసూత్రధారణ గావించాడు.

మంగళసూత్రం కట్టేటప్పుడు నేనుండాలంటే నేనుండాలనుకొని తీసుకొని, చివరకు వీళ్ళు ఈ తోపులాటలో ఉండాగానే మంగళసూత్రధారణ జరిగిపోయింది. నేనే వెళ్ళి సుజాత వెనుక నిల్చుందామంటే ఆ పద్మవ్యూహాన్ని ఛేదించే శక్తి నాకు లేకపోయింది.

ఇంతలో ఒక పెద్దమనిషికి జీలకర్ర— బెల్లం పెట్టించలేదన్న విషయం గుర్తొచ్చి పురోహితుడితో చెప్పగానే, అతడు గతుక్కుమన్నాడు. నిజానికి పురోహితుడు ఈ విషయం మరచిపోయాడు. కాని అలాగని బయటికి చెబితే తన పరువుపోదూ? అని ఆలోచించి "ఎక్కడయ్యా చూస్తూనే ఉన్నావు కదా! మాంగల్యధారణకు సమయం అయిందని అది ముందు చేయించాను. ఒక్క నిమిషం తేడావచ్చినా దుర్ముహూర్తం వచ్చి జరుగకూడనిది జరిగిపోయేది. అయినా ఏం తెలుసని మీకు? నాకే వివాహతంతు గుర్తు చేస్తున్నావే?" అంటూ ఆవేశంతో ఒక లెక్చరు లాంటిది ఇచ్చి అప్పుడు జీలకర్ర— బెల్లం అని పెట్టించడానికి తయారయ్యాడు. ముహూర్తానికి పెట్టించవలసింది జీలకర్రా బెల్లం తెలిసినా పురోహితుడి నోటికి భయపడి ఊరుకున్నారు కొందరు పెద్దలు. పెళ్ళికొడుకు స్టైల్‌గా పెట్టాలని వీడియో తీస్తున్నారా లేదా అని అటూ చూస్తూ పెళ్ళికూతురే అనుకొని, అక్కడే వంగిఉన్న పురోహితుడి నెత్తిన జీలకర్ర— బెల్లం పెట్టాడు. అది చూసి సుజాత నవ్వాపుకోలేకపోయింది. ఆ నవ్వటంలో ఆమె చేతిలోని జీలకర్ర— బెల్లం ముద్ద పెళ్ళికొడుకు మొహం మీద పడింది. అది చూసిన సుజాత తండ్రి కంగారుగా వచ్చి పెళ్ళికొడుకు మొహాన్ని తన చేతిలో ఉన్న టవల్‌తో తుడిచాడు. అతని మొహం చూసి సుజాత తండ్రి భయపడ్డాడు. ఎందుకంటే పెళ్ళికొడుకు మొహం ఎర్రగా ఉంది. కోపంతో ఎర్రబడిందేమో అనుకొని పరిశీలనగా చూడగా టవల్‌కున్న కుంకుమ మొహానికి అంటుకొని ఎర్రగా మారిందని అర్థమయ్యిందని చివరకు పెళ్ళి మంటపం దగ్గరే నీళ్ళతో అర్థమయ్యింది. చివరకు పెళ్ళి మంటపం దగ్గరే నీళ్ళతో మొహం కడుక్కొని కూర్చుకున్నాడు. వచ్చిన అతిథులు తాము తెచ్చిన ప్రెజంటేషన్స్ ఇచ్చేసి, తలంబ్రాలు మొదలుకాగానే భోజనాల మీద పడ్డారు.

కొంతమంది తినడం అయిపోయాక, ఆహార పదార్థాలు తక్కువ పడతాయేమో అన్న అనుమానంతో మళ్ళీ వండాలనుకొన్న సుజాత తల్లితో, సుజాత తండ్రి ఆమెను అలాంటి ప్రయత్నం చేయవద్దని చెప్పి, చక్కగా వీడియో వాళ్ళ వద్దకు వెళ్ళి, భోజనాలు చేస్తున్నవారిని తీయమని చెప్పాడు.

ఎప్పుడైతే వీడియో తింటున్నవారికి కనబడిందో, ముద్దమీద ముద్ద తింటున్నవారు కాస్తాస్పీడును తగ్గించి స్టైల్‌గా తినడం మొదలుపెట్టారు. అక్కడ తింటున్నవారందరికి తింటున్న పదార్థాల మీదగాక వీడియో మీద ధ్యాస ఉండటంతో పదార్థాలన్నీ అందరికీ సరిపోవడమేగాక చాలా మిగిలాయి కూడా. వీడియోను సమయస్ఫూర్తిగా ఉపయోగించుకొన్న సుజాత తండ్రి తన భార్యవైపు గర్వంగా చూశాడు. ●



అమ్మ : రాణీ ! వంగి పాఠం ఎందుకు చదువుతున్నావు?

రాణీ : మా టీచర్ ఈ విధంగానే చదవమంది అమ్మా ? 'ఒళ్ళు వంచి కష్టపడి చదివితే కానీ నువ్వు పాస్ కావు' అని చెప్పింది. అందుకే కష్టపడి వంగి చదువుతున్నాను.

కోమలి
వరంగల్



శ్రావణ్ : నువ్వు పెద్దవాడివి అయ్యాక ఏం చేయాలనుకుంటున్నావు ? అడిగింది మమత.

'సి. ఐ. డి.' ని.

ఎందుకు ?

మా నాన్న ఎందుకు రాత్రి ఆలస్యంగా వస్తాడో తెలుసుకోవాలి అని చెప్పాడు శ్రావణ్.

సంధ్య
విశాఖపట్టణం